## ''పోస్ట్!''

వారం రోజుల నిరీక్షణ ఫలించింది. వరండాలో వాలు కుర్చీలోంచి లేచాను. వంటింట్లోంచి అర్థాంగి సుజాత పరుగెత్తు కొచ్చింది. మంచంపై పడుకొని నవలేదో చదువుకుంటున్న నా కూతురు రాధ మంచం పైనుంచి దిగ్గున లేచినట్లు మంచం చప్పుడును బట్టి తెలుస్తూనే ఉంది.

మేం ముగ్గురం ఇలా రియాక్ట్ అయినా, ఆ ఉత్తరాన్ని అప్పుడే స్కూలు నుంచి వస్తున్న నా ఏకైక వంశోద్ధారకుడు చైతన్యకు ఇచ్చి వెళ్ళి పోయాడు పోస్ట్‌మన్.

''ఎక్కడినుంచి? అక్కణ్ణుంచేనా?!'' ఆత్రతగా అడిగింది సుజాత.

వాడు వెనక్కి తిప్పి చూసి—''ఏం రాయలేదే'' అంటూ నా కిచ్చి అక్కడే నిలబడ్డాడు.

రాధ గుమ్మం దగ్గరే ఆగిపోయింది.

వణుకుతున్న చేతులతో ఉత్తరం విప్పాను.

''ప్చ్!''

అర నిమిషానికే రాధ లోపలికి వెళ్ళిపోయింది. దానికి ఈ ఉత్తరంలో వ్రాసి ఉన్నదేమిటో అప్పుడే అర్థమయిపోయిందేమో?

''ఇదీ అంతేనా?'' అడిగింది సుజాత.

''హాఁ.'' బరువుగా మూలిగి ఉత్తరం అందించాను.

''దీని కీ జన్మలో పెళ్ళి కాదు.'' ఆ కంఠంలో కోపంకన్నా బాధే ఎక్కువగా ధ్వనించింది. ఓడిపోతున్న అసమర్థుని బాధ అది.

దాన్ని చైతన్య చదువుతున్నాడు కోపంగా.

ఇంతవరకు ఈ విషయమ్మై వచ్చిన ఉత్తరాలకు, దీనికి ఎటువంటి బేధం లేదు. అన్ని ఉత్తరాల్లోనూ ఒకటే మాట ప్రధానంగా కనిపిస్తుంది.

''మీ అమ్మాయి నల్లగా ఉంది. కట్నం ఇంకో పదివేలు పెంచేట్లయితే ఆలోచించగలము.''

పదివేలు ఎక్కువిస్తే నల్లటి అమ్మాయి ఎర్రగా మారుతుందా?

నేను పదివేలు ఎక్కువివ్వలేను.

రాధ ఎర్రగా మారదు.

దేర్‌ఫోర్ ఈ జన్మలో రాధ పెళ్ళి జరగదు.

అందుకు నే నెంతవరకు బాధ్యుణ్ణి?

● ● ●



## ఇదీ మనసేనా?!

— గంగుల నరసింహారెడ్డి

నాకు అందమంటే ఎంత ఆరాధనో, అంత భయం కూడా.

''అందంగా ఉండే ఆ అమ్మాయిని ఎవరో ఎత్తుకెళ్ళారు.''

''బ్యూటీ క్వీన్ అయిన ఆమెను కాలేజీ పిల్లలు ఎప్పుడూ ఆట పట్టిస్తుంటారు. అందుకు పెద్ద కొట్లాట జరిగింది. ఆమె అన్న ఎవర్నో బాగా కొట్టాడట — జైలు కెళ్ళాడు. ఆమె కాలేజీ మానుకుంది.''

''ఆ అమ్మాయిని ప్రేమించిన ఇద్దరు ఒకరి నొకరు చంపుకున్నారట.''

నేను చదువుకొనే రోజుల్లో రోజూ వినవచ్చే వార్త లివి.

అప్పుడు అందానికి రాణిలా ఉండే నా ఆరాధ్య దేవత ఉమ గుర్తుకొచ్చి భయంతో వణికిపోయే వాడిని. ''ఏమో, నా ఉమను ఎవరైనా ...ఛీ ఛీ!''

ఆమె కటాక్ష వీక్షణాల కొరకే ఎందరో పడి గాపులు కాచేవారు. నిజానికి అందానికి, ఆకర్షణకు నిర్వచనం ఉమ. అటువంటి ఉమ నన్ను ప్రేమించింది.

ఎంతో మంది నా అదృష్టానికి అసూయపడ్డారు.

అప్పుడు భయమనిపించింది — ఉమను నాకు కాకుండా ఎవరైనా ఏమైనా చేస్తారేమోనని. అలాగే నన్ను కూడా ఏమైనా చేస్తారేమోనని.

''ఉమను పెళ్ళి చేసుకుంటాను—బాగానే ఉంది. అసలే అనుమానం మనిషినైన నేను ఆఫీసు కెళ్ళి స్థిమితంగా ఉండగలనా? ఎవరైనా మోహంతో ఉమను ఎత్తుకెళ్తే తలెత్తుకు తిరగగలనా? ఉమకు పుట్టే పిల్లలు కూడా అందంగానే పుడతారు. ఆడ పిల్ల పుడితే మళ్ళీ బాధ. అదీ అందంగా ఉంటే దాన్ని రక్షించుకోవడానికి ఎన్నెన్ని కష్టాలు పడాలో? ఆ పిల్ల పెద్దయ్యాక పెళ్ళి ఎలా చెయ్యాలో?''

ఇటువంటి ఆలోచనలతో నాకు అందమంటేనూ, ఆడపిల్లంటేనూ వణుకు పుట్టసాగింది. ఎల్లప్పుడూ మనసంతా చికాకుగా, పిచ్చిగా ఉండేది.

అందుకే ఉమను పెళ్ళి చేసుకోనని చెప్పినప్పుడు అందరూ వింతగా చూశారు. చాలా మంది నన్ను

అందరూ అనుకునే వాళ్ళు నేను ఉమను పెళ్ళి చేసుకుంటానని. మా ఇద్దరి కుటుంబాల మధ్య కూడా మంచి పరిచయం ఉండటంతో పెద్దలు ఏమంటారో ననే భయం లేక మా స్నేహం ప్రేమగా పరిణమించింది.

కాని, రాను రాను ఉమను చూస్తుంటేనే నాకు భయం కలగసాగింది. ఇంత అందాన్ని భరించగలనా అనిపించేది

ఎందుకో నా మనసులో ఎప్పుడూ అదేమిటో చిత్రమైన ఆలోచనలు జనిస్తుండేవి. అందులో ఎక్కువగా నెగెటివ్ థింకింగే.

పిచ్చివాడి క్రింద జమ కట్టేశారు. ఉమ అయితే గట్టిగా ఏడ్చేసింది.

''నాకు ఏం తక్కువయిందని, నాలో ఏం లోప ముందని నన్ను కాదంటున్నావ్'' అంటూ నిలదీసింది.

నేనేం మాట్లాడలేదు. తప్పు చేసిన వాడులా తల వంచుకున్నాను. నా అభిప్రాయాల్ని, ఆలోచనల్ని ఎలా చెప్పను? అందరూ నవ్వరూ!

''సారీ, ఉమా!'' తల ఎత్తనేలేదు నేను.

''రెండు మాటలతో తప్పించుకోవాలని చూడకు. కారణం చెప్పు.''

''ప్లీజ్, ఉమా, నన్నేం అడక్కు. నేనేం చెప్ప

లేను."

"ఛీ! నువ్వూ మనిషివేనా?!" అసహ్యంగా చూస్తూ అంది.

నాకూ అదే అనుమానం వచ్చింది.

"నీవంటి పిరికివాడిని ప్రేమించడం నాదే తప్పు" అంటూ విసవిసా వెళ్ళిపోయింది.

ఉమను కాదని నేను సుజాతను పెళ్ళి చేసుకున్నప్పుడు అందరూ నేను నిజంగా పిచ్చివాడినే అన్న నిర్ధారణ కొచ్చేశారు. ఉమతో పోల్చి చూసినప్పుడు సుజాతలో అందం కించిత్తైనా లేదని చెప్పవచ్చు.

"నా కంటె ఎంతో అందమైన దానిని చేసుకుంటా వనుకున్నాను. కాని, ఇలా చేస్తా వనుకోలేదు. నిజంగా నిన్ను అర్థం చేసుకోలేకున్నాను." పెళ్ళికొచ్చి అంది ఉమ.

మీరిప్పుడు వాడేది మార్చిచూడాలిక.
మేలైన కాలమైన్ ఉంది గనక




# కొత్త లక్మే కాలమైన్

- కొత్త లాక్మే కాలమైన్
- మురిపించే ఛాయల్లో
- మనసైన సువాసనతో మేలైన తీరులో పరుచుకునేలా

మరి లాక్మే కాలమైన్ మాత్రమే మీ వంటికి సరిపోయేలాంటి మూడు ఛాయల్లో దొరుకుతుంది.

లాక్మే కాలమైన్ మృదుత్వం, సొగసైన మృదుత్వం. అదీ తెలిసి తెలియకుండా.

లాక్మే కాలమైన్‌లో సున్నితమైన సువాసన అలాంటిది. మీకు అదీ యిదీ తగదు. అన్నిటికన్న మేలైనదే కావాలి. ఆదే లాక్మే కాలమైన్

ఔషధయుక్తమైనది, ముఖాన్నంతా రోజంతా అలరించేది

Lakmé

daCunha/L.59 TL

బదులుగా నవ్వాను. నిజానికి నేను నాకే అర్థం కావడంలేదు.

అందంలేకపోయినా, సుజాత మనసెంతో మంచిది. అంతవరకు నేను అదృష్టవంతుణ్నే. నన్ను పూర్తిగా అర్థం చేసుకొని మసలేది. అందుకే ఆ తరవాత ఉమను చేసుకోలేకపోయాననే అని ఎన్నడూ బాధ పడలేదు.

కాని, ఒక విషయం నన్ను బాధించింది. అది రాధ జననం. సుజాత గర్భవతి అయినప్పుడు మగపిల్ల వాడు పుట్టాలని జ్ఞాపకం వచ్చిన దేవుళ్ళందరికి మొక్కుకున్నాను.

మొదటే మగపిల్లవాడు పుడితే ఆపరేషన్ చేయించే వాడిని. కాని, దురదృష్టం వల్ల ఆడపిల్లే పుట్టింది.

రెండోసారి కూడా అమ్మాయే పుడుతుందనే భయంతో మొదటి కాన్పుకే ఆపరేషన్ చేయిద్దా మనుకున్నాను. అందరూ ఆశ్చర్యంతో నోరు నొక్కు కున్నారు. తప్పనిసరై వూరుకున్నాను.

తరవాత చైతన్య పుట్టడంతో ఇంకెవరి మాటలు వినక సంతానానికి ఫుల్‌స్టాప్ పెట్టేశాను.

కాని, పిల్లలిద్దరూ తల్లి పోలికలను పుణికి పుచ్చుకొని నల్లగా ఉన్నారు.

హింస అనుభవిస్తుందో?! నే నెప్పుడూ దానివంక అయిష్టంగానే చూస్తుంటాను. తల్లి కూడా ఈ మధ్య ఎప్పుడూ దానిపై కోపగించుకుంటూనే ఉంది. ఇంట్లో తల్లితండ్రుల సానుభూతిలేక రాధ ఎలా జీవిస్తుంది?

నా మనసంతా రాధపై జాలితో నిండిపోయింది. నల్లగా పుట్టడం దాని తప్పు కాదు. దరిద్రుడినైన నా ఇంట పుట్టడం దాని దురదృష్టం.

చిన్నపిల్ల—తన కిక పెళ్ళి కాదనే నిరాశతో, తల్లి తండ్రులకు భారమవుతున్నాననే బాధతో ఆత్మహత్య చేసుకుంటే! నా గుండె గుబగుబలాడింది.

అవును, ఇంతవరకు నా కా ఆలోచనే తట్టలేదు. తను కన్న కూతురు చనిపోతుందేమో?!

ఎన్నడూ లేనిది రాధ చనిపోతుందేమోననిపించే సరికి దానిపై ఎక్కడలేని ప్రేమ ముంచుకొచ్చింది. కాని, అంతరంగపు మారుమూలల్లో ఎక్కడో కించిత్తు ఆనందం కలుగుతున్నట్లు అనుమానంగా ఉంది.

ఇప్పటికీ నాది నెగెటివ్ థింకింగే. ఇది నన్నె ప్పుడు వదిలి వెళుతుందో?!

రాధ తప్పక ఆత్మహత్య చేసుకుంటుంది. నాకే ఇంత బాధగా ఉంటే, తనెంతగా పీలవుతుందో?!

నేను వెళ్ళి మంచంపై కూర్చుని పక్కన కూర్చో బెట్టుకున్నాను. ఇంతగా పెంచి పెద్ద చేసిన ఈ అమాయకురాల్ని రేపు నేను చూడలేనని అనుకుంటేనే దుఃఖం ముంచుకొస్తూంది.

"బాధపడకు, తల్లీ! నా వంటి దురదృష్ట వంతుడికి పుట్టినందుకు నీ కీ నిద్రపట్టని రాత్రు లమ్మా" అన్నాను ఎడంచేత్తో తల నిమురుతూ.

ఎంత సేపటి నుంచి బాధపడుతూ భరిస్తూందో, నా ఓదార్పు చలిగాలికి ఆమె ఆవేదనా మేఘం కన్నీటి వర్షాన్ని వర్షించింది.

"వూరుకో, తల్లీ, వూరుకో" అంటూ చేతితో కళ్ళను తుడిచాను.

"భోజనం చేయలేదటగా, తల్లీ?"

అవునన్నట్లు తల వూపింది.

"పదమ్మా తిందువుగాని..." ఆకలవుతూందేమో లేచి వచ్చింది.

ప్లేటు కడుక్కోబోయింది. "నీవు కూర్చో, రాధా—ఈ రోజు నేను వడ్డిస్తాతే" అంటూ బలవం తంగా పీటపై కూర్చోబెట్టాను.

కళ్ళు విశాలంచేసి నాకేసే ఆశ్చర్యంగా చూస్తూంది పిచ్చితల్లి!



– ఎమ్. శివశంకరయ్య

ఆ నల్లరంగు అనాకారితనమే నా కూతురికి శాపమై కూర్చుంది.

• • •

ఆ రాత్రి రాధ భోజనం చేయలేదు. తల్లి, తమ్ముడు బ్రతిమలాడినా అది రాలేదు.

మా కలవాటయిపోతుంది—ఆనందంతో పెళ్ళి చూపులు ఏర్పాటు చేయడం, ఫలితానికై ఎదురు చూడటం — ఆ తరవాత కుంగిపోవడం.

ఆ రాత్రి మా అందరి వేడి వేడి నిట్టూర్పులతో ఇంటిలోని గాలే వేడెక్కింది.

నే నెక్కువగా రాధతో మాట్లాడను. మొదటే చెప్పాను గదా—నాకు ఆడపిల్లలంటే అయిష్టమని. అందుకే నా దగ్గర కూడా రాధకు ఎక్కువ చనువు లేదు. అంతెందుకు—నా ఎదురుగా వచ్చి మాట్లా డదు.

సుజాత హాయిగా నిద్రపోతుంది. క్షణంసేపు అసూయ చెందాను. నాకు ఎంతకూ నిద్ర రావడం లేదు. రాధ పెళ్ళి గురించే ఆలోచిస్తున్నాను. ఈ జన్మలో రాధ పెళ్ళి చేయగలనా?

నేనే ఇంతగా బాధపడుతుంటే, అదెంత చిత్ర

తన కిక పెళ్ళికాదు, ఈ నరకం నుండి విముక్తి లేదనే విషయం సుస్పష్టమై ఉంటుంది. జీవించి లాభం ఏమిటి అనుకుంటుంది — ఆ తరవాత ఆత్మహత్య చేసుకుంటుంది — ఈ రాత్రే ఆ పని చేస్తుం దేమో?!

పడుకోలేక పోయాను. నిద్ర పట్టడం లేదు. ఉదయం లోగా చనిపోబోతున్న కూతురిపై జాలితో, ప్రేమతో మనసు నిలవడం లేదు.

ఇన్నాళ్ళూ అప్యాయంగా ఏ నాడూ పలకరించని నా పితృ హృదయం — రాధను కడసారి చూపయినా చూడాలని, వూరడించాలని, ప్రేమను వెలిబుచ్చాలని ఆరాటపడుతుంది.

మంచంపై నుంచి లేచాను. రాధ పడుకున్న గదిలోకి వెళ్ళాను. లైటు వేశాను. ఉలిక్కిపడి లేచింది. తెలుస్తూనే ఉంది ఇంకా నిద్రపోలేదని.

ప్రశ్నార్థకంగా చూసింది.

"ఇంకానిద్రపోలేదామ్మా?" నా కంఠంలో ధ్వనించిన ఆప్యాయతను ఎన్నడూ ఎరగని దానిలా నా వంక ఆశ్చర్యంగా చూసింది.

లేదన్నట్టు తల అడ్డంగా వూపింది.

ముందు కూర్చొని కొసరి కొసరి తినిపించాను. ఏడుస్తూనే తింది. అది మంచంపై పడుకున్నాక, కడసారిగా తనివితీరా దానివైపు చూసి, పొంగి వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ, లైటార్పి బయటకు వచ్చాను.

ఎందుకో ఇప్పుడు నాకు ఎంతో బరువు దిగి పోయినట్లుగా అనిపిస్తూంది. ఎన్నడూ లేని నిశ్చింత నన్ను హాయిగా పడుకునేలా చేసింది.

• • • •

"లేవండి, నాన్నా. ఆఫీసుకు లేటవుతుంది" అంటూ నన్ను తట్టుతూండేసరికి మెలకువ వచ్చింది.

ఎదురుగా చిరునవ్వుతో రాధ!

దించిన బరువు నెవరో మళ్ళీ తలపై పెట్టిన ట్లయింది. ఏదో అసహనం!

"దరిద్రపు మొహమా! ఉదయమే నీ మొహం చూడవలసి వచ్చింది కదా" అంటూ ఛీత్కారంగా అరిచాను.

అదిరిపడ్డట్టు ఆశ్చర్యంగా, పిచ్చిగా, అయోమయంగా చూసింది రాధ నా వంక. ★